

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం

09 జనవరి 2026 పేజీలు : 08


- బుచ్చిరెడ్డి పాలెంలో రైతులకు పట్టాదార్ పుస్తకాల పంపిణీ
- పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు భద్రత
- పట్టాదార్ పాస్‌బుక్‌పై గల క్యుఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చు
- పూడికలు తీయని కాలువలను బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాం
- గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి, ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు వేశాం
- మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ
- రూ.80 లక్షలతో లేగుంటపాడు జమ్మిపాలెం లింక్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తాం
- రూ.36 లక్షలతో లేగుంటపాడులో విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టబోతున్నాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



# రైతు సంక్షేమమే.. కూటమి ప్రభుత్వ విధానం



నెల్లూరు, మేజర్‌న్యూస్ :

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసి ఎన్నిల నాటి హామిని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసే కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలం లేగుంటపాడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి స్థానిక టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కోవూరు మండలానికి సంబంధించి 2,424 పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తాను ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్టు వెల్లడించారు. గత ప్రభుత్వం అన్నదాతల పాలిట శాపంగా తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి రాష్ట ప్రభుత్వ రాజ ముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతుల భూములకు సిఎం చంద్రబాబు నాయుడు రైతుల భూములకు భద్రత కల్పించారన్నారు. అత్యాధునిక సాంకేతికతో రూపొందించిన పట్టాదార్ పాస్ బుక్‌పై గల క్యుఆర్ కోడ్ స్కాన్ చేసి భూమి వివారాలు తెలుసుకోవచ్చని సర్వే నెంబర్లు, పేర్లలో ఏవైనా పొరపాట్లు దొర్లి వుంటే సరిదిద్దుకోవచ్చు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక దశాబ్దాల తరబడి పూడికలు తీయని కాలువలను కొన్ని ప్రభుత్వ పరంగాను మరికొన్ని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బాగు చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించా మన్నారు. గతమెన్నడు లేనివిధంగా గిట్టుబాటు ధర కల్పించి, ధాన్య సేకరణ చేసిన 24 గంటలలో రైతుల ఖాతాలలో హమాలీ కూలీలతో సహా వేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. మూడు విడతలుగా 7 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసి సన్నకారు రైతులను ఆదుకున్నామన్నారు. రైతుల అవసరాలను గుర్తించి యూరియా పంపిణీ చేయడంలో వ్యవసాయశాఖ అధికారులు చూపిస్తున్న చొరవను ఆమె అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల కాలంలో అమలు చేసిన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకార భరోసా, స్త్రీశక్తి తదితర సంక్షమ పథకాల గురించి

-మిగతా 2లో

# బ్రహ్మదేవంలో సీల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

- ప్రజలకు ఉచిత వైద్యంతో పాటు మెడికల్ టెస్టులు, మందులు కూడా ఉచితమే
- ఆస్పత్రి నిర్మాణానికి మొదటి దశలో రూ.20 కోట్లు ఖర్చుపెడుతున్న సీల్ కంపెనీ
- జెన్‌కో రోడ్డు కూడలిలో సీల్ కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి





ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో బ్రహ్మదేవి కేంద్రంగా నూతనంగా ఏర్పాటు కానున్న ప్రాజెక్ట్ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భూమిపూజ చేశారు. ప్రాజెక్టు సీఈవో జమ్మెజయ మహాపాత్ర సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రాజెక్టు అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి పాల్గొని మాట్లాడారు. 20 కోట్ల రూపాయలతో సిఎస్ఆర్ నుండి హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సేవా కార్యక్రమాల్లో అగ్రగామిలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధికారుల సూచన మేరకు ఒక ఎకరా 80 సెంట్లు భూభాగంలో ప్రాజెక్ట్ హాస్పిటల్ నిర్మాణం జరుగుతుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. అధునాతన పరికరాలతో పేదలకు

-మిగతా 2లో

# నక్ష సర్వేతో.. మీ భూములకు రక్ష

- రీసర్వే పారదర్శకంగా నిర్వహించండి
- కమిషనర్ వైఓ నందన్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నక్ష (రీసర్వే) కార్యక్రమం ద్వారా ప్రజల భూములకు రక్షణ ఏర్పడుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ తెలిపారు. నక్ష (రీసర్వే) కార్యక్రమంపై నగరపాలకసంస్థ

-మిగతా 2లో

# కోడి పందాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో కోడిపందాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు క్యాంపు కార్యాలయంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా జంతు హింస నివారణ కార్యవర్గ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు, ఎడ్లపందాలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. జంతువులను హింసకు గురి చేసే విధంగా ఏ విధమైన పోటీలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థాయి, మండలస్థాయి, డివిజనల్ స్థాయిలో రెవెన్యూ, పోలీసులతో బృందాలను ఏర్పాటుచేసి జాయింట్‌గా తనిఖీలు నిర్వహించాలన్నారు. కోడి పందాలు నిర్వహించే ప్రదేశాలను ముందుగా గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా కోడిపందాలను ప్రోత్సహించినా, నిర్వహించినా గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలని ఏఎస్పీకి సూచించారు. పల్లెల్లో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సంక్రాంతి పండుగను ప్రశాంతంగా నిర్వహించుకునేలా చూడాలన్నారు. అనంతరం కోడిపందాలు అరికట్టేందుకు అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్, ఏఎస్పీ సిహెచ్ సౌజన్య, డిఆర్ఓ విజయ్ కుమార్, కమిషనర్ నందన్, జడ్పీ సిఇవో శ్రీధర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వసుమతి, ఐఅండ్‌పిఆర్ డిడి వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడా సామాగ్రి, దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

### బుచ్చి మండల యువకులకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలీబాల్ కిట్లు - చంద్రశేఖరపురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందజేత






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** యువతలో క్రమశిక్షణకు క్రీడలు దోహదం చేస్తాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేవుట్‌లోని ఆమె నివాసంలో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా బుచ్చిరెడ్డి పాళెం మండల యువతకు 30 క్రికెట్ కిట్లు, 15 వాలీబాల్ కిట్లు, కొడవలూరు మండలం చంద్రశేఖరపురం వాసికి బ్యాటరి ట్రై సైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదగగలరని ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడా మైదానాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఆమె తెలిపారు. స్పోర్ట్స్ కిట్లు అందుకున్న యువకులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంగ వైకల్యంతో నడవలేని తనకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్ అందించి జీవనోపాధికి దారి చూపారంటూ చంద్రశేఖర పురం గ్రామానికి చెందిన లాలం మాల్యాద్రి అనే దివ్యాంగుడు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపాడు. కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, మండల టిడిపి అధ్యక్షలు బెజవాడ జగదీష్, సాగునీటి సంఘం అధ్యక్షలు బత్తల హరికృష్ణ, జొన్నవాడ ఆలయ మాజీ ఛైర్మెన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, చేనేత సంఘం నాయకులు కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడమే ప్రధాన కర్తవ్యం

### ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈఓ జన్మేజయ మహాపాత్ర


**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**

పేదలకు సేవ చేయడమే ప్రాజెక్ట్ యాజమాన్యం ప్రధాన కర్తవమని ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహాపాత్ర అన్నారు. గురువారం ప్రాజెక్టు వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హాస్పిటల్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్ట్ వ్యవస్థాపక రోజు పేదలకు సేవ చేసే ప్రక్రియలో సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఉద్యోగస్తులు సిబ్బంది ప్రజల సహకారంతో ముందుకు వెళ్తున్నామని సీఈవో తెలిపారు. భారతదేశానికి వెలుగులు నింపే ప్రక్రియలో ప్రాజెక్టు యాజమాన్యం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. ఇదిలా ఉండగా ఉచిత వాహన కాలుష్య, ధ్రువీకరణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు



ఆయన అన్నారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నక్ష సర్వేతో.. మీ భూములకు రక్ష



(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం వార్డు సచివాలయ నక్ష బృందం కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను సర్వే చేసే ప్రాజెక్టును నిర్వహిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల సర్వే, వాటి సరిహద్దులు నిర్ణయించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. సర్వే ద్వారా ప్రజల ఆస్తులకు ఉన్నటువంటి సరిహద్దులు నిర్ణయించాలని, అదేవిధంగా ఆస్తులకు ఉన్న సరిహద్దు వివాదాలన్నిటినీ శాశ్వతంగా పరిష్కరించేందుకు ఇదొక మంచి అవకాశమని తెలిపారు. సచివాలయ సిబ్బంది సర్వే చేసే సమయంలో ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్ల నకళ్లను వారికి ఇచ్చి సహకరించడం ద్వారా ఖచ్చితమైన ఆస్తుల రికార్డుల నమోదు ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు. ప్రజల ఆస్తికి సంబంధించినటువంటి హక్కు పత్రం కూడా ఈ నక్ష ద్వారా వారికి ఇవ్వనున్నామని తెలిపారు. అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుని పారదర్శకంగా నక్ష సర్వే కార్యక్రమం పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ రఘునాథరావు, ఏసీపిలు వేణు, సతీష్, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు, అడ్మిన్ సెక్రటరీలు, అమెనిటీస్ కార్యదర్శులు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

## రైతు సంక్షమమే కూటమి ప్రభుత్వ విధానం

(మొదటి పేజీ తరువాయి)



ఆమె ప్రజలకు వివరించారు. గత ఐదేళ్లలో తట్టెడు మట్టికి నోచుకోని గ్రామీణ ప్రాంత రోడ్ల దుస్థితికి నేటికీ ఎంతో మార్పు వుందన్నారు. కూటమి ప్రభుత్వ 19 నెలల పాలనలో 14 లక్షలతో సిసి రెండు సిసి రోడ్ల నిర్మాణం పూర్తయిందని 32 లక్షలతో తాగునీటి అవసరాల కోసం నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ దశలో ఉందన్నారు. 80 లక్షలతో లేగుంటపాడు జమ్మిపాలెం లింక్ రోడ్డు నిర్మాణం, 36 లక్షలతో లేగుంటపాడులో విలేజ్ హెల్త్ సెంటర్ నిర్మాణాలు త్వరలోనే చేపట్ట బోతున్నామన్నారు. 65 లక్షలతో 15వ ఆర్థిక సంఘ, ఎంపి లాడ్స్, జాతీయ ఉపాధి హామి నిధులతో చేస్తున్న రోడ్లు, కల్వర్టులు, డ్రైన్ల నిర్మాణాలు చేపట్టబోతున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోవూరు తహసీల్దారు వెంకటసుబ్బయ్య, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు అశోక్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతిలతో పాటు సర్పంచ్లు, ఎంపీటీసీలు స్థానిక టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవంలో సీల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి

(మొదటి పేజీ తరువాయి)



వైద్యం అందిస్తామన్నారు. నాలుగు మండలాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు ప్రాజెక్టు హాస్పిటల్ ద్వారా అందుతాయి అని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు. ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు ప్రాజెక్టు అధికారులు చేశారని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక అధికార పార్టీ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ, మండల టిడిపి అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, సాగునీటి సంఘం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, మాజీ ఎంపీపీ దీనయ్య, నాయకులు శ్రీధర్ రెడ్డి, సతీష్, దాసరి శ్రీనివాసులు, బొబ్బేపల్లి అంకయ్య, నాగేంద్ర, షేక్ అలిముత్తు, తిన్నెల పూడి సిద్దు, దండు శ్రీనివాసులు, మండల తెలుగు యువత కమిటీ అధ్యక్షుడు రాగాల శివకృష్ణ, తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవి ఉన్నతపాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని రవి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. పాఠశాల యాజమాన్యం జి.శ్రీనివాసులు ఎన్.మహేష్‌లు మన సంస్కృతి మన సంప్రదాయాలను పిల్లలకు తెలిపే విధంగా పలు కార్యక్రమాలను సంప్రదాయ పద్ధతులు నిర్వహించారు. భోగి పళ్ళ ఉత్సవం రంగురంగుల ముగ్గులతో సంబరాలు చేశారు. ప్రతి ఒక్కరూ సంతోషాలతో ప్రకృతితో మమేకమై జీవన శైలిని మన పండగలు తెలియజేస్తాయని తెలిపారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన రేగిపండ్లను పిల్లలకు హారతి ఇచ్చి దిష్టి తీసి బంధువులతో ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందించారు. ప్రతి ఆచారాన్ని ఆరోగ్యం, ఆధ్యాత్మికతతో మేలవించడం మన పూర్వీకుల గొప్పతనానికి నిదర్శనమని పాఠశాల యాజమాన్యం శ్రీనివాసులు మహేష్‌లు తెలిపారు. పండగలు మొక్కుబడి ఆచారాలు కావని సమాజాన్ని ఏకతాటిపై నడిపించే శక్తులన్నారు. మన మూలాలను పండగలు గుర్తు చేస్తాయన్నారు. సంప్రదాయ పరిమళాలను పంచి తరతరాల వారసత్వాన్ని పండగలు అందిస్తాయి అన్నారు. ఇందులో భాగంగా పిల్లలచే పండరి భజన కోలాటం లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మన పిండి వంటలు మన సంప్రదాయాలు రవి స్కూల్ యాజమాన్యం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రవి స్కూల్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రవిజన్2047 కార్యాచరణతో రాష్ట్రసర్వతోముఖాభివృద్ధి



## అధికారులు శ్రద్ధ చూపాలి : మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రూపొందించిన స్వర్ణాంధ్ర విజన్2047 కార్యాచరణ ప్రణాళిలకతో రాష్ట్రసర్వతోముఖాభివృద్ధి సాధ్యమని, అన్నివర్గాల ప్రజలకు సకలసౌకర్యాలు సమకూరుతాయని, భావితరాలకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని, సమిష్టికృషితోనే విజన్2047 ప్రణాళిక అమలుకావాల్సి ఉందని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు అయన అధికారులు ఈవిషయమై శ్రద్ధచూపాలంటూ తరచూ చర్చిస్తూ సమీక్షిస్తున్నారు. స్వర్ణాంధ్ర2047 ఆత్మకూరు నియోజకవర్గ విజన్ యాక్షన్‌ప్లాన్ అమలుపై అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, జర్నలిస్టులతో మంత్రి సమీక్షా సమావేశం కూడా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలమేరకు విజన్ యాక్షన్‌ప్లాన్‌లో ఈ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికపై దిశానిర్దేశం చేశారు. ఈమేరకు మంత్రి ప్రత్యేక దృష్టి సారించగా రెవిన్యూ, మున్సిపల్,పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, విద్యుత్, సాంఘికసంక్షేమాధికారులు రానున్న ఐదేళ్ళలో ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టనున్న స్వర్ణాంధ్ర2047 ప్రణాళిలకలను మంత్రికి వివరించారు. రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం, పరిశ్రమల స్థాపనకు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, పి4వంటి 10సూత్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించేందుకు ప్రధాని నరేంద్రమోడీ వికసిత్‌భారత్2047 లక్ష్యాలకనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన గొప్ప ఆలోచన స్వర్ణాంధ్ర2047విజన్‌ప్లాన్ , ఈప్లాన్ ముఖ్యఉద్ధేశాలను గుర్తించి లక్ష్యసాధనకు అధికారయంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి నుండి వార్డు కౌన్సిలర్ వరకు చీఫ్‌సెక్రటరినుండి క్రిందిస్థాయి అధికారివరకు ప్రజలంతా తమ ఆలోచనలను ఈ విజన్‌ప్లాన్‌లో పొందుపరచాలని, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో బాగస్వాములు కావాలని ఆనం కోరుతున్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 యాక్షన్ ప్లాన్‌ను పవిత్ర భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లతో సమానంగా భావించాలని అధికారులకు ఆయన సూచించారు. మన నియోజకవర్గంలో అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయని, మే1న ఆత్మకూరు సమీపంలోని నాగరంపేటవద్ద ఎంఎస్ఎంఇ పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారని, బాలికలవిద్యాభివృద్ధికి అనేక విద్యాలయాలు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజి రానుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి నోడల్‌అధికారిగా స్థానిక ఆర్డీవో పావనిని ప్రభుత్వం నియమించిందని, ఆయనతోపాటు కొందరు అధికారుల టీమ్‌కూడా ఈప్లాన్ రూపకల్పనలో కీలకంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. అధికారులు విజన్2047పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులంతా సహకరించాలని మంత్రి ఆనం కోరుతున్నారు.

# కొనసాగుతున్న సహకార సంఘాల సిబ్బంది రిలేదీక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో సహకారబ్యాంక్ ఎదుట ఈపరిధిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల సియివోలు, సిబ్బంది రెండవరోజైన గురువారం కొనసాగించారు. వారు బుధవారం రిలేనిరాహారదీక్ష నిర్వహించిన విషయం విధితమే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారసంఘాల యూనియన్ పిలుపుమేరకు ఆత్మకూరులోని జిల్లా కేంద్రసహకారబ్యాంక్ శాఖ పరిధిలోని అనంతసాగరం, బట్టేపాడు, భీమవరం, వెన్నవాడ, రాజవోలు, ఆత్మకూరు సిండికేట్‌రైతుసేవాసహకార సంఘంల సిఈవోలు, సిబ్బంది రిలేదీక్షల్లో పాల్గొన్నారు. జివో36 వెంటనే అమలుపరిచి 2019, 2024కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న వేతనసవరణ చేయాలని, ఇప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు చెల్లించే గ్రాట్యుటి పెంచాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచి 5లక్షలకు తక్కువకాకుండా ఆరోగ్యభీమా సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఆయా సొసైటీల సిబ్బంది పాల్గొనగా బ్యాంక్ బ్రాంచిమేనేజర్, సూపర్‌వైజర్లు, సిబ్బంది వారికి మద్ధతు తెలిపారు.

# పొదుపు మహిళలకు కోళ్ల పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మహిళలు స్వయం ఉపాధి పొంది, పోషకాహార భద్రతను సాధించగలిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని ఏఎంసీ చైర్మన్ అరికట్ల జనార్దన్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం పొదుపు మహిళలకు మండల కేంద్రంలో కోళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలో 100 యూనిట్లు ప్రభుత్వం ద్వారా సబ్సిడీతో ఒక్కో యూనిట్ 3300/లతో అందించారన్నారు. ఒక్కో యూనిట్‌గా 11కోళ్లని అందచేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గం అంతటా ఇంకా అదనంగా అవసరమైన యూనిట్లను పొదుపు మహిళలు అందించేందుకు మంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు. తద్వారా పెరటి కోళ్ల పెంపకం ప్రోత్సహించబడుతుందని, దీనివల్ల మహిళలు స్వయం ఉపాధి పొంది, పోషకాహార భద్రతను కూడా సాధించగలరని తెలియజేశారు. కోళ్ల పెంపకం ద్వారా మహిళలు అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని, ఇది కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని వివరించారు. చిన్న స్థాయిలో ప్రారంభించి, క్రమంగా దీనిని మంచి ఉపాధి మార్గంగా మార్చుకోవడంతోపాటుగా ఇంటి వద్దే ప్రోటీన్ (గుడ్లు, మాంసం) లభిస్తుంది, ఇది ఆరోగ్యానికి మంచిదని ఆయన అన్నారు. అందువలన ఈ అవకాశాన్ని పొదుపు మహిళలు సద్వినియోగం చేయవలసిందిగా ఆయన తెలిపారు.

# ది వీక్ మ్యాగజైన్ కరపత్రాలు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ది వీక్ మ్యాగజైన్ పై నారా లోకేష్ ముఖచిత్రంతో కూడిన కరపత్రాలను గురువారం ఆత్మకూర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు మర్రిపాడు సెంటర్లో దుకాణదారులకు పంపిణీ చేశారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఈ కరపత్రం టిడిపి నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది. బ్రిటన్ దేశానికి చెందిన ది వీక్ మ్యాగజైన్ నారా లోకేష్ ఏపీలో అనుసరిస్తున్న పరిపాలనా విధానాలను, ముఖ్యంగా పరిశ్రమలు అభివృద్ధి మీద ప్రశంసల వర్షం కురిపించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పాలసీలో లోకేష్ అనుసరిస్తున్న నిర్ణయాలను సమర్ధిస్తూ హైటెక్ సిటీని ప్రస్తావిస్తూ తండ్రి కొడుకులిద్దరినీ జాబ్ క్రియేటర్స్‌గా అభివర్ణించింది. ఈ కార్యక్రమంలో గుడాల శ్రీనివాసులు, తెలుగు యువత మండల ఉపాధ్యక్షులు గుమ్మా రవీంద్ర రెడ్డి, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వ సభ సమావేశం

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ ఉప్పల స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించబడింది. మండల పరిషత్ కార్యనిర్వహణ అధికారి లక్ష్మణ్ కుమార్ ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై సభ్యులకు వివరించారు. మండల కేంద్ర ఆయుర్వేద వైద్యురాలు మంజుల మాట్లాడుతూ, తమ శాఖ ద్వారా అవసరమైన మందులను ఆయుర్వేద వైద్యశాలలో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలాగే యోగా శిక్షకులు మేల్, ఫిమేల్ ఇద్దరూ ప్రజలకు యోగా వ్యాయామాలు అందిస్తున్నట్లు వివరించారు. అయితే ఈ సమావేశానికి కొన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరు కాకపోవడం సభలో చర్చనీయాంశమైంది. దీనిపై పరిపాలనాధికారి లక్ష్మణ్ కుమార్ సంబంధిత వివరాలను సభ ముందు వెల్లడించారు. ఈ సమావేశంలో జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, స్థానిక సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

## ప్రీ సంక్రాంతి వేడుకలు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాల పంపిణీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కాకుటూరులో గత ఏడు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరం గురువారం ఘనంగా ముగిసింది. సేవా దృక్పథం, సామాజిక చైతన్యం, సంస్కృతీ సంప్ర దాయాల సమ్మేళనంగా ఈ ముగింపు కార్య క్రమం ఉత్సాహభరితంగా సాగింది. ముగింపు రోజు ఉదయం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ వై.సుగుణ గ్రామస్తులు, వాలంటీర్లకు పొదుపు పథకాలు, ఇన్సూరెన్స్, టర్మ్ పాలసీల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం డా. నీలమణికంఠ మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణపై అవగాహన కల్పించి ఆర్థిక చైతన్యాన్ని పెంపొందించారు. మధ్యాహ్నం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వాలంటీర్లు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో చెట్ల ప్రాధాన్యతను వివరించి గ్రామస్తుల్లో అవగాహన కల్పించారు. ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ.. సమాజ సేవలో విద్యార్థుల భాగస్వామ్యం వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని అన్నారు. ఏడు రోజుల పాటు క్రమశిక్షణతో సేవలందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఆరోజు నిర్వహించిన పోటీల్లో విజేతలైన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామస్తులతో కలిసి వాలంటీర్లు ప్రీ సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. చివరగా నిర్వహించిన క్యాంప్ ఫైర్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శిబిరం తమలో సేవాభావాన్ని మరింత బలపరిచిందని వాలంటీర్లు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. జి.మేరీ సందీప, ప్రొఫెసర్ జి.విజయ ఆనంద కుమార్ బాబు, డా. బి.వి. సుబ్బారెడ్డి, ఏ. మహేంద్ర రెడ్డి, డి.గౌతమ్, గ్రామ పెద్దలు, బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. 'నేను కాదు.. మీరు' అనే నినాదాన్ని సార్థకం చేస్తూ ఈ ప్రత్యేక శిబిరం ముగిసింది.

# చేనేత కార్మిక సంఘం రాష్ట్ర క్యాలెండర్ ఆవిష్కరణ

## సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకుడు పముజుల దశరథ రామయ్య



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సౌత్ మోపూర్ గ్రామంలో సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య నివాసంలో గురువారం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర క్యాలెండర్‌ను చేనేత కార్మికులు, జిల్లా చేనేత కార్మిక సంఘం కార్యవర్గంతో కలిపి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పముజుల దశరథ రామయ్య చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా చేనేతలకు ప్రభుత్వం నుంచి రావలసిన డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించవలసిందిగా ఆయన డిమాండ్ చేయడం జరిగింది. జనవరి 4వ తేదిన విజయవాడలోనే పద్మశాలి కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్‌లోని 15 చేనేత సంఘాలు కలిపి ఒక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చేనేత హక్కుల డిమాండ్ సాధనకై ఫిబ్రవరి 22వ తేది న మంగళగిరిలోని ఎన్నారై జంక్షన్ లోని నూతన సర్కిల్ వద్ద చేనేత గర్జన నిర్వహించాలని ప్రతిపాదన జరిగింది. ఈ యొక్క చేనేత గర్జన ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో ఉన్న చేనేత సంఘ కార్మికులు మరియు నాయకులు అభిమానులు చేనేత కార్యకర్తలు అందరు కూడా పాల్గొని ఈ గర్జన జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పముజుల హరి, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పప్పు నారాయణ, కోశాధికారి పందిరి అప్పారావు, సహాయ కార్యదర్శిలు పులి జనార్ధన్, మన్నెం రాంబాబు, రాజశేఖర్, జక్కల వెంకటసుబ్బయ్య, పము జుల గోపాలయ్య, గ్రామ మాజీ సర్పంచ్ వనజాక్షమ్మ, జాన సుదర్శనమ్మ, జక్కల విజయమ్మ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుమతులపై ప్రజా అభిప్రాయ సేకరణ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం మొలకల పూండ్ల రెవిన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 793లో గూడూర్ మైనింగ్ మినరల్స్ పర్యావరణ అనుమతులపై గురువారం ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ యొక్క మైనింగ్ కొరకు యాజమాన్యం గురువారం గూడూరు మైనింగ్ మినరల్స్ పాయింట్ వద్ద జాయింట్ కలెక్టర్, వెంకటేశ్వర్లు కాలుష్య నియంత్రణ బోర్డు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్థానిక తహసిల్దార్ సుభద్ర, ఆధ్వర్యంలో అధికారులు స్థానికులతో పర్యావరణ అభిప్రాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో మైనింగ్‌కి సానుకూలంగా స్పందన రావడం కొందరు మైనింగ్ పెడితే వచ్చేటువంటి అనర్థాలపై చర్చించడం జరిగింది. మరి కొంతమంది ప్రజలు మైనింగ్ ఏర్పడితే అందులో స్థానికులకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అంతేకాకుండా గ్రామాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతారని తెలిపారు. అనంతరం యాజమాన్యం ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ.. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అంతేకాకుండా పరిసర ప్రాంతాలలో భారీ ఎత్తున మొక్కలు పెంచి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తానని మైనింగ్ యాజమాన్యం తెలిపారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తెలియజేస్తానని చెప్పారు. ప్రజా అభిప్రాయ సమావేశాన్ని అభిప్రాయాలను వీడియో చిత్రీకరించి భద్రపరిచి పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

## వీఎస్‌యూలో పలు కోర్సులు ప్రారంభం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో, పీఎంఉషా నిధులతో 'కౌన్సెలింగ్ అండ్ కెరీర్ గైడెన్సు సర్టిఫికేట్ కోర్సు గురువారం ప్రారంభమైంది. వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం ఎంతగానో అవసరమని అన్నారు. నిపుణులు కెరీర్ ప్లానింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ సమావేశం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంని మండల పరిషత్ అధ్యక్షులు బి.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో నెల్లూరు రూరల్ మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవి రమణమ్మ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ పై సమీక్ష, గృహ నిర్మాణ శాఖ ప్రగతి పై సమీక్ష, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్ష, మహిళా శిశు సంక్షమ పథకాలు అమలుపై సమీక్ష, వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్ష, నీటిపారుదల శాఖ నందలి పనులపై సమీక్ష వెలుగు శాఖపై సమీక్ష విద్యాశాఖ పై సమీక్ష, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ద్వారా చేపట్టిన పథకాలపై సమీక్ష, పలు శాఖలపై మండల స్థాయి అధికారులు పలు గ్రామాల సర్పంచులు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శబరిమలకి బయలుదేరిన బోయళ్ల



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలం రేవూరు గ్రామంలో గురువారం అయ్యప్ప స్వామి భక్తులు శబరిమలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జేఎన్ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత బోయళ్ళ జనార్దన్ రెడ్డి ఇరుముడి ధరించి శబరిమలకు బయలుదేరారు. అయ్యప్ప స్వామి శరణాలతో ఆలయం మారుమోగిపోయినది. బంధువులు అయ్యప్ప స్వాములను శబరిమలకు ప్రత్యేక వాహనంలో సాగనంపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి బంధువులు, స్నేహితులు, మిత్రులు పాల్గొన్నారు.

## ఈనెల 20న స్టాండింగ్ కమిటీ సమావేశం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 20వ తేదీ నూతన జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో స్టాండింగ్ కమిటీ సమావేశం జరుగుతుందని జెడ్పి సీఈవో ఎల్.శ్రీధర్ రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ ఏడు స్థాయి సంఘ సమావేశాలను జరుపునట్లు నిర్ణయించడం అయిందన్నారు. ఈ సమావేశాలకు సభ్యులు వీలు చూసుకొని, జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

# జంక్ ఫుడ్ మానేస్తే బహుమతులు..

### ఏపీ కన్స్యూమర్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం టీం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జంక్ ఫుడ్‌ను అరికట్టే విధంగా ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్, హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం టీం సభ్యులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు, ఈ విషయంపై ఓ వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్ చల్లగాలి వెంకట మోహన్, జిల్లా సలహాదారులు కొండేపోగు దిలీప్ కుమార్‌లు శ్రీకారం చుట్టారు. ఎవరైతే జంక్ ఫుడ్‌ను మానేస్తారో వారికి ఫోరం తరఫునుంచి బహుమతులు అందిస్తామని తెలిపారు. చెప్పిన విధంగానే వరికుంటపాడు మోడల్ స్కూల్ హెడ్ మాస్టర్ ఎంపిక మేరకు, గురువారం ఎనిమిది విద్యార్థుల కు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కె.నిర్విఘ్నచంద్ర, ద్వితీయ బహుమతిగా జి.వేణుగోపాల్, తృతీయ బహుమతి ఎస్.ప్రశాంతి, నాలుగో బహుమతిగా పి.సెహనాజ్, ఎస్.కె హంషాద్, ఎస్.కె రజీనా, ఎం.ఇక్షత, జి.విష్ణు ప్రియలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం టీం సభ్యులు చల్లగాలి వెంకట మోహన్, కొండేపోగు దిలీప్ కుమార్ లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో చిన్నారుల ఆరోగ్యానికి హాని కలిగించే నాణ్యతలేని ఆహార పదార్థాలను నిర్మూలించే విధంగా ఫోరం తరఫున నెల్లూరు జిల్లా పరిధిలోని అన్ని స్కూల్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అధికారులు తలుచుకుంటే వీటిని నిర్మూలించడం పెద్ద కష్టమేం కాదన్నారు. నాణ్యత లేని ఆహార ఆహార పదార్థాలను తయారు చేసేవాళ్లు పెద్ద మాఫియాగా వ్యవహరిస్తున్నారని, వారిని కట్టడి చేయడం కొంత సమయం పడుతుందన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా కొంతవరకు నిర్మూలించడమే కానీ, శాశ్వత పరిష్కారం నాయకులు అధికారుల చేతుల్లోనే ఉందన్నారు.

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఏం.సుమతి, ఉపాధ్యాయులు సుజాత, కే.హేమలత, సిహెచ్ సుబ్బారావు, పి.అబ్దుల్ రావూఫ్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి, పర్యావరణం, సాంప్రదాయాల పరిరక్షణే పండుగల పరమార్థం




### జనరల్, లాప్రోస్కోపిక్ అండ్ ఎండోస్కోపిక్ సర్జన్ డా.పాలకొల్లు అమర్నాథ్ రెడ్డి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రకృతి, పర్యావరణం, సాంప్రదాయాల పరిరక్షణే పండుగల పరమార్థమని ప్రముఖ జనరల్, లాప్రోస్కోపిక్ అండ్ ఎండోస్కోపిక్ సర్జన్ డాక్టర్ పాలకొల్లు అమర్నాథ్ రెడ్డి అన్నారు. గురువారం నాడు వెంకటేశ్వరపురంలోని నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల నందు బ్లాక్ బోర్డ్ మిత్ర మండలి, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ – స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా శాంతి భోగి పర్వదినం సందర్భంగా ప్రకృతిని కాలుష్యం నుండి కాపాడి సాంప్రదాయ పండుగను నిర్వహించేదానికి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పాలకొల్లు అమర్నాథరెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌తో చేసిన చీపురు, చాట, గంప, ట్యూబులు, టైర్లు, రబ్బరు, చర్మంతో కూడిన వస్తువులు దహనం చేస్తే క్యాన్సర్, టీబి, చర్మ, కంటి వ్యాధులు, నిమోనియా, అలర్జీ లాంటి జబ్బులు పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ప్రకృతి, ప్రజలకు హాని చేయని వాటిని మాత్రమే భోగిమంటల్లో కాల్చాలని, అదే పండగల పరమార్థమని పవిత్రతను చాటి చెబుతున్నాయని అన్నారు. గతంలో సాంప్రదాయ పండుగ సమయంలో ఆవు పేడతో చేసిన పిడకలతోపాటు పనికిరాని కొయ్య, వెదురు, పాత టేకు చెక్కలు, చందనం, నూలు, నార, తాటి ఆకులు, గడ్డి, తుంగలాంటి ప్రకృతికి హాని చేయని వస్తువులతో పండగ చేసుకునే వారని ఆయన అన్నారు. ప్రస్తుతం కొందరు ఆకతాయిలు, అవగాహన లేనివారు కాలుష్యాన్ని, పర్యావరణాన్ని పాడుచేసే వస్తువులను వేయడంవల్ల పెద్దలు, పిల్లలు శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచమంతా ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తుందని, మనం కూడా అందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గాలి, కాలుష్యం వల్ల ప్రాణాంతక వ్యాధుల ప్రబలకుండా భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు ఆనందంతో చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం. ఎన్‌సి మస్తానయ్య, జిల్లా పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, ఉపాధ్యాయులు చిన్న మస్తానయ్య, కె.రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సమస్యలకు సత్వర పరిష్కారం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రెవిన్యూ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వన్ మంత్ వన్ రెవెన్యూ విలేజ్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని కావలి ఆర్డిఓ సన్నీ వంశీకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని రావిపాడు గ్రామంలో విలేజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామసభలో ప్రజలు అందించిన వివిధ రకాల దరఖాస్తులకు పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు భూ వివాదాలు రెవెన్యూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన భారం తగ్గించి 45 రోజుల్లోపు సమస్యను పరిష్కరించేలా చూడడం 1 మంత్ 1 రెవెన్యూవిలేజ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు ప్రజల వద్దకే రెవెన్యూ వ్యవస్థ పాలన వస్తుందని ప్రజలు సద్వినియోగపరచుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎస్డి హమీద్ ఆర్ఐ ఇమ్రాన్ ఖాన్ సివెంకట సుబ్బలు మండల సర్వేయర్ రవి సచివాలయ సర్వేయర్ హరి వీఆర్వో కె.రమణయ్య ఇతర రెవెన్యూ సిబ్బంది ప్రజలు ఉన్నారు.



## 11 నుండి మర్రిపాడులో కబడ్డీ టోర్నమెంట్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మేకపాటి దంపతుల సహకారంతో ఆంధ్ర విద్యార్థి సంఘం (ఏవీఎస్), ఎంఎస్‌కే యువసేన ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ నుండి ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడులో ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ఈ మెగా కబడ్డీ టోర్నమెంట్ పోస్టర్స్‌ను ఉదయగిరి మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా గ్రంథలయం సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి చేతులమీదుగా ఆంధ్ర విద్యార్థి సంఘం నాయకులు ఆవిష్కరించడం జరిగింది. కావున ఆసక్తిగల కబడ్డీ టీములు పాల్గొనాలని తెలియజేశారు.

## పన్నులు చెల్లించండి : కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఆస్తి పన్ను వసూలు కొరకు స్థానిక కెవిఆర్ పెట్రోల్ బంక్ సమీపంలోని హోటల్ సీజన్స్ ఇన్ యజమాని అశోక్ కుమార్ రెడ్డిని రెవెన్యూ విభాగం అధికారులతో కలిసి స్వయంగా గురువారం వెళ్లి కలిశారు. నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులకు అవసరమైన మూలధనాన్ని ప్రజలు చెల్లించే పన్నుల నుంచే వినియోగించగలమని, నగరాభివృద్ధిలో బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని కమిషనర్ సూచించారు. హోటల్ అసెస్మెంట్ సంబంధించి సుమారుగా 4 లక్షల రూపాయలు పన్ను బకాయిల విషయమై ఆయనతో మాట్లాడి బకాయిలు చెల్లించమని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సివిఎస్ కిరణ్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో ఇన్‌చార్జ్ మేయర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ నేతలతో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటి పరిష్కారానికి అందరం కలిసి పనిచేస్తామన్నారు. కార్పొరేషన్ పరంగా తన పరిధిలో ఉంటే వాటిని అప్పటికప్పుడే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు శేపారెడ్డి వంశీధర్ రెడ్డితోపాటు పార్టీ ముఖ్య నేతలను పరిచయం చేసుకున్నారు. నెల్లూరు నగర అభివృద్ధికి ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి, మండ్ల ఈశ్వరయ్య, ఎర్రబోలు రాజేష్, ముక్కు రాధాకృష్ణ, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ముద్దాయిల అరెస్ట్

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** హత్య జరిగిన 48 గంటల వ్యవదిలో కేసును చేధించిన సంతపేట పోలీసులను ఇన్‌చార్జ్ నెల్లూరు టౌన్ డీఎస్పీ గురువారం అభినండించారు. కేసు వివరాలను పరిశీలిస్తే నాగులురి జ్యోతి తండ్రి పెంచలయ్య(27) పాముల, ఆత్మకూరు గ్రామం, నెల్లూరు జిల్లా.

**ముద్దాయిల వివరాలు :** 1) ఉప్పలపాటి సాయి నరసింహులు @ నరసింహులు@ సాయి తండ్రి పెంచలయ్య (43) సంవత్సరాలు కొత్త మాధవరం ఉప్పరపల్లి గ్రామం, ఒంటిమిట్ట మండలం, వైయస్‌ఆర్ కడప జిల్లా. 2) తూమాటి అశోక్ బాబు@ అశోక్ తండ్రి క్జోటేశ్వరరావు,(28) సంవత్సరాలు, కొచ్చర్ల గ్రామం, ఈపూరు మండలం, పల్నాడు జిల్లాకు చెందిన వారు పిర్యాది అయిన నాగులూరు జ్యోతి ఆమె మొదటి భర్తను వదిలేసి సుమారు ఒక సంవత్సరం క్రితం పై తెలిపిన ముద్దాయిలలో మొదటి ముద్దాయి అయిన సాయి నరసింహులతో సహజీవనం చేసి సుమారు మూడు నెలల క్రితం అతని నుండి విడిపోయి, నెల్లూరుకి వచ్చి నెల్లూరులోని రైల్వే స్టేషన్లో ఉంటూ క్యాటరింగ్ పనులు చేసుకోను క్రమంలో కర్ణాటకకి చెందిన మృతుడైన శివ@ నరసింహులు అను అతను పరిచయమై, అతనితో సహజీవనం చేస్తూ, నెల్లూరు రైల్వే స్టేషన్‌లో ఉంటూ ఉండినట్లు, రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న దర్గా వద్ద ప్రతి రోజు మద్యానం ఉచిత భోజనం పెట్టె క్రమంలో అక్కడ తిని అక్కడే తిరుగుతున్నట్లు, సుమారు ఒక నెలరోజుల క్రితం పై తెలిపిన ముద్దాయిలలో రెండవ ముద్దాయి అయిన అశోక్ బాబు అను అతను సదరు జ్యోతి వెంటపడి ఆమెను తనతో అక్రమ సంబంధం పెట్టుకోమని అడిగినట్లు, అందుకు జ్యోతి నిరాకరించినట్లు, ఈ క్రమంలో సుమారు పది రోజుల క్రితం జ్యోతితో సహజీవనం చేసిన మొదటి ముద్దాయి అయిన సాయి నరసింహులు నెల్లూరు రైల్వే స్టేషన్ వద్దకు వచ్చి సదరు జ్యోతి, శివ తో సహజీవనం చేస్తున్న విషయం తెలుసుకొని, శివని వదిలేసి తనతో కూడా రమ్మని అడిగినట్లు అందుకు జ్యోతి నిరాకరించినట్లు, ఆ క్రమంలో సదరు సాయికి రెండవ ముద్దాయి అయిన తోమాటి అశోక్ బాబు పరిచయమై




ఇద్దరు కలిసి మద్యం తాగుతూ ఉండి, రైల్వే స్టేషన్ రోడ్డులోని దర్గా వద్ద మద్యానం ఉచిత భోజనం ఉన్నందున వారిరువురు కూడా అక్కడే తిని అదే ప్రాంతంలో తిరుగుతున్నట్లు, జ్యోతి విషయమై మృతుడు శివతో, జ్యోతితో గొడవపడి మృతుడిని చంపివేసి అయిన జ్యోతిని తీసుకుని వెళ్తామని బెదిరించి మృతుడిపై కక్ష పెంచుకొని, మంగళవారం రాత్రి సుమారు 9:30 సమయంలో ముద్దాయిలు ఇద్దరు కలిసి కర్రలు తీసుకొని వెళ్లి పై ప్రదేశం వద్ద ఉన్న మృతుడి తల పైన కొట్టి బలమైన రక్త గాయములు కలుగజేసి, అడ్డం వచ్చిన జ్యోతిని కూడా కర్రలతో కొట్టి పారిపోయినట్లు, రక్తగాయములతో ఉన్న మృతుడిని చికిత్స కొరకు నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొనివెల్లగా డాక్టర్ పరీక్షంచి మృతుడు అయిన శివ చనిపోయినట్లుగా నిర్ధారించడం అయింది. సదరు విషయంపై సంతపేట ఇన్స్పెక్టర్ గారైన వైవీ సోమయ్యపై మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగముగా నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సౌజన్య, నెల్లూరు టౌన్ ఇంచార్జ్ డిఎస్పీ ఎం.గిరిధర్ రావు పర్యవేక్షణలో, సంతపేట పీఎస్ సీఐ సోమయ్య, ఎస్ఐ జి.బాలకృష్ణ, సిబ్బంది జి.సుబ్బారావు, అల్లభక్ష, జి.గోపి, వెంకటేశ్వర్లు ముద్దాయిల ఆచూకి తెలుసుకొని గురువారం మద్యానం 12.00 గంటలకు వెంకటేశ్వరపురం పాలిటెక్నిక్ కాలేజీ ముందు ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ క్రింద ముద్దాయిలను అరెస్ట్ చేశారు. గంటల వ్యవధిలో హత్య కేసులోని ముద్దాయిలను అరెస్ట్ చేసిన సంతపేట సీఐ సోమయ్య, వారి సిబ్బందిని నెల్లూరు టౌన్ ఇన్‌చార్జ్ డిఎస్పీ గిరిధర్ రావు అభినందించారు.

# గ్రహణంవీడని మెయిన్‌రోడ్డు

- గుంటలమయం
- తూతూమంత్రంగా రిపేర్లు
- వాహనకారుల అగచాట్లు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండునుండి సోమశిల రోడ్డు సెంటర్ వరకు రోడ్డుకు గ్రహణం వీడడం లేదు. ఒకటికాదు, రెండుకాదు 13సంవత్సరాలుగా ఈరోడ్డు విస్తరణకు నోచుకోవడం లేదు. అటు, ఇటుగా రోడ్డు విస్తరణ జరిగి డివైడర్లు,. సెంట్రల్‌లైటింగ్ వేసి ఉండగా బస్టాండునుండి సోమశిల రోడ్డు సెంటర్ వరకు విస్తరణకు నోచుకొనకుండా అత్యంత అధ్వాన్నంగా ఉంది. 2012లో అప్పటి రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈరోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేయించారు. కానీ అటు,ఇటు రోడ్డు పూర్తికాగా ఈమద్యలో రోడ్డు అంచున ఉన్న కొందరు కోర్టునుండి స్టేపొందడంతో పనులు నిలిచిపోయాయి. అప్పటినుండి ఇరువైపుల గదుల యజమానులకు నష్టపరిహారం చెల్లించాలంటూ ఆర్‌అండ్‌బి అధికారులు నిధులకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతుండగా అప్పటి ప్రజాప్రతినిధులు ఏమాత్రం ఈరోడ్డు విస్తరణ గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. గత నెలలో వర్షాలు కురిసినపుడు ఈరోడ్డు మోకాటిలోతు గుంటలు పడడం, జనాలు తీవ్రంగా ఇబ్బంది పడుతుండడం జరుగుతుంది. రెండు, మూడు నెలలక్రితమే ఈరోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించగా మళ్ళీ కురిసిన వర్షాలకు రోడ్డు బాగా దెబ్బతిని పెద్ద గుంటలు పడడంతో జనాలు అవస్థలుపడడంతోపాటు ద్విచక్రవాహనకారులు తీవ్రంగా ఆందోళనకు గురవడం, ఇతర వాహనకారులు తీవ్ర అసౌకర్యానికి గురవడం జరిగింది. దాంతో అధికారులు తాత్కాలికంగా డస్ట్, కంకరను ఆ గుంటలకు పోశారు. కనీసం తడపడంకానీ, రోలింగ్ చేయడం కానీ జరగలేదు. మళ్లీ యధావిధిగా గుంటలు పడడంతో వాహనకారులు ఈసెంటర్‌లో రోడ్డు ఇబ్బందికరంగా ఉండగా అగచాట్లు పడుతున్నారు.. అప్పట్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గానికి అనేక విద్యాసంస్థలు, రెవిన్యూడివిజన్, మున్సిపాలిటీ, రోడ్లు, వంతెనలు, భవనాలను సాధించి దాదాపు 2500కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు. కానీ ఈరోడ్డు మాత్రం ఇరువైపులా భవనాలయజమానులు అంగీకరించకపోగా తగ్గించి 30అడుగులే వేయిద్దామని మంత్రి ఆనం అందరికీ నచ్చచెప్పారు. కానీ కొందరు కోర్డుకెళ్ళి స్టే పొందడంతో ఆనం కూడా అసహనంతో మిన్నకుండి పోయారు. దాంతో 13సంవత్సరాలుగా ఈరోడ్డు విస్తరణ ఆగిపోగా పట్టించుకున్న నాధుడే లేకపోగా జనాలు మాత్రం తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. గుంటలు పడిన సమయాల్లో ద్విచక్రవాహనకారులు ప్రమాదాలకు గురవుతుంటారు. ఈరోడ్డుకు తూతూమంత్రపు ప్యాచింగ్‌లేనా అని సర్వత్రా ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఈ మెయిన్‌రోడ్డుపై పయనించే అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. అదీగాక ఈరోడ్డు ఆత్మకూరు పట్టణంలోనే ఉన్నా ఆర్‌అండ్‌బి శాఖకు చెంది ఉంది. దాంతో మున్సిపాలిటీ వారు పట్టించుకునే పరిస్థితి లేదు. అయితే నేడు మళ్ళీ ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రిగా కొనసాగుతున్న ఆనం రామనారాయణరెడ్డి దృష్టి సారిస్తే తప్పకుండా ఈ విస్తరణ జరుగుతుందన్న ప్రగాఢ విశ్వాసం సర్వత్రా వ్యక్తమవుతోంది. కాబట్టి మంత్రి ఆనం చొరవతీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు.

## స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ వింజమూరు కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ వింజమూరు కార్యక్రమంలో భాగంగా గురువారం పంచాయతీ పరిధిలోని అశోక్ నగర్ సిద్ధార్థ నగర్ లెక్కలవారిపాలెం గంగ మిట్ట ప్రాంతాలలో పంచాయతీ ఈవో కె.రామారావు సర్పంచ్ ఎన్.సుజనా ఆధ్వర్యంలో మార్గానికి ఇరు వైపులా కంపచెట్లను తొలగించి చెత్తను తొలగించారు. ప్రయాణికు లకు అలాగే వాహనదారులకు అసౌకర్యం కలగకుండా మార్గం సులభంగా ఉండేవిధంగా కంప చెట్లను తొలగించారు అదేవిధంగాదుర్వాసన వెదజల్ల కుండా ఉండే విధంగా వృధాగా ఉన్న చెత్తను ట్రాక్టర్ ద్వారా తరలించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షలు గురజాల గోపి మాజీ అధ్యక్షలు మంచాల శ్రీనివాస నాయుడు కోడూరు నాగిరెడ్డి స్థానికులు తదితరులు ఉన్నారు.

## ఉత్తమ రక్తదాన మోటివేటర్‌గా సీపారెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు, యువ నాయకులు సీపారెడ్డి జానకి రామిరెడ్డి ఉత్తమ రక్తదానం మోటివేటర్ పరిష్కారాన్ని అందుకున్నారు. ఈ విషయాన్ని ఆయన గురువారం మేజర్ న్యూస్ కు తెలియజేశారు. రాష్ట్ర మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా 470 మందితో రక్తదానం చేయించారు. జిల్లాస్థాయిలో రెండవ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నామని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు విజయ దీపిక స్టడీ మెటీరియల్ పంపిణీ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధి లోని 16 మున్సిపల్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం 'విజయదీపిక స్టడీ మెటీరియలు పుస్తకాలను మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందనలు బహూకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం వివిధ పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కనబరచాలని వారు ఆకాంక్షం చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ మేనేజర్ రాజేశ్వరి ప్రధానోపాధ్యాయులు తిరుమలరాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీజేసీలో ఘనంగా 22వ వార్షికోత్సవ వేడుకలు




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటాచలంలో 22వ కళాశాల వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గౌరవ డివీఈఓ కృష్ణారెడ్డి, జిల్లా గౌరవ ఆర్ఐఓ (ఆర్ఐఓ), కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా డివీఈఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవరుచుకుంటేనే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. లక్ష్య నిర్దేశంతో నిరంతర కృషి చేస్తే విజయాలు తథ్యమని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీజేసీ యనమదుగు ప్రిన్సిపాల్ మధుబాబు, డీకేడబ్ల్యూ జీజేసీ నెల్లూరు ప్రిన్సిపాల్ రమణ రెడ్డి, జెడ్‌పీహెచ్ఎస్ హెడ్‌మాస్టర్లు లతా, చలపతి, డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (రిటైర్డ్) విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకాని తప్పుడు విమర్శలు చేయడానికి నీకు సిగ్గుందా !





**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఇసుక పాలెం పంచాయితీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వివిధ అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి స్థానిక నేతల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ మంత్రి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. సిబిఐ విచారణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రెఫర్ చేస్తే తప్ప రాదని ఆ విషయం కూడా పీహెచ్ డి చదివిన కాకానికి అర్థం కాకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. వైకాపా పాలనలో నియోజకవర్గంలో జరిగిన అవినీతి వాస్తవమన్నారు. తాను 100 కోట్లు తిన్నానంటూ అసత్య ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో మాజీ మంత్రి చులకన అయిపోవడం ఖాయమన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే తన ధ్యేయమన్నారు చెప్పారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొణతం రఘుబాబు ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాసులు స్థానిక సర్పంచ్ చైతన్య, టిడిపి నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఒంటరి వృద్ధ మహిళ హత్య కేసును చేధించిన పోలీసులు

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం, కొత్త వంగల్లు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న వృద్ధ మహిళను హత్య చేసి బంగారు సరుడు దోచుకున్న ఘటనలో గురువారం ముద్దాయిని అరెస్ట్ చేశారు. నేరం జరిగిన వెంటనే ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సాంకేతికతతో పాటు స్థానిక సమాచారాన్ని ఉపయోగించి, వేగవంతమైన దర్యాప్తు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులను అప్రమత్తం చేసి ముద్దాయిని అదుపులోకి తీసుకున్నారు. నేరాన్ని చేధించడంలో మృతురాలి శరీరంపై కీలక ఆధారం లభించిందని, చిన్న ఆధారాలు కూడా నేరస్తుల్ని పట్టించడంలో ఎంత ముఖ్యమో ఈ కేసు నిరూపించిందని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. ముద్దాయి ఆన్లైన్ బెట్టింగ్‌లు, జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ఇటువంటి ఘోర నేరానికి పాల్పడినట్లు వెల్లడి. ఈ కేసు విచారణలో భాగంగా ముద్దాయి ఇదే గ్రామానికి చెందిన మరో వృద్ధ మహిళ గోలి సుశీలమ్మను గతంలో హత్య చేసిన విషయం కూడా వెలుగులోకి వచ్చిందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే, రౌడీయిజం చేసే ఎంతటి వ్యక్తులనైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. హత్య కేసును చాకచక్యంగా చేధించిన రూరల్ సబ్ డివిజన్ పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. మృతురాలు పేట కోటేశ్వరమ్మ, వయస్సు (68)కొత్త వంగల్లు గ్రామం, కొడవలూరు మండలం. అరెస్ట్ కాబడిన వ్యక్తి వేముల రంజిత్ కుమార్ తండ్రి నారబాబు, వయసు (26) కొత్తవంగల్లు గ్రామం, కొడవలూరు మండలం. అరెస్ట్ చేసి అతని వద్దనుంచి



30 గ్రాములు సరుడు, హత్యకు ఉపయోగించిన రాయి స్వాధీనం చేసుకొన్నారు. ఈ కేసు చేసించిన వారిలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో, కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి, కొడవలూరు సీఐ సురేంద్ర బాబు, పోర్టు సీఐ రవినాయక్, వేంకటాచలం సీఐ సుబ్బారావు, ఉమెన్ పీఎస్ సీఐలు సుబ్బారావు కృష్ణారెడ్డి, సీసీఎస్ సీఐ సీతారామయ్య అధ్వర్యంలో, కొడవలూర్ ఎస్ఐ కోటిరెడ్డి విడవలూర్ ఎస్ఐ నరేష్, మిగిలిన నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ ఎస్ఐలు, క్లూస్ టీం, ఐటి కోర్ టీంలతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులను అప్రమత్తం చేసి, ముద్దాయిల కోసం జల్లెడ పట్టారు. పై తెలిపిన ముద్దాయిని కొడవలూరు మండలం నార్తు రాజుపాలెంలోని కావలి వైపు రోడ్ వద్ద నిలబడి ఉండగా బుచ్చిరెడ్డిపాలెం రూరల్ సీఐ వారి సిబ్బంది చాకచక్యంగా అరెస్ట్ చేశారు.

## మెడికవర్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా..

# కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న రోగికి నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్‌లో విజయవంతంగా కిడ్నీ మార్పిడి (కిడ్నీ ట్రాన్స్ప్లాంట్) శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ వైద్య విజయంపై ఆసుపత్రిలో, వైద్య బృందం చికిత్స వివరాలను మీడియాకు వెల్లడించింది. సూళ్లూరుపేట గ్రామానికి చెందిన పొంకం శ్రీనివాసులు (34) గత కొంతకాలంగా దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, తరచూ డయాలిసిస్‌పై ఆధారపడుతుండటంతో ఆయన ఆరోగ్యం క్షిణించింది. మెడికవర్ హాస్పిటల్స్‌లోని నెఫ్రాలజీ, యూరాలజీ, ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీ, అనస్తీషియా, క్రిటికల్ కేర్ విభాగాలు సమన్వయంతో అత్యాధునిక సదుపాయాల మధ్య ఈ ఆపరేషన్‌ను పూర్తి చేశారు. ప్రస్తుతం రోగి వేగంగా కోలుకుంటున్నారు అని వైద్యులు తెలిపారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలాజిస్ట్, రీనల్ ట్రాన్స్ ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ ఎంవి సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 'కిడ్నీ మార్పిడి అత్యంత సున్నితమైన, సంక్లిష్టమైన ప్రక్రియ. సరైన డోనర్ ఎంపిక, ముందస్తు పరీక్షలు, శస్త్రచికిత్స అనంతరం పర్యవేక్షణ కీలకం. అన్ని విభాగాల సమన్వయంతో ఇది విజయవంతమైంది. నెల్లూరులోనే ఈ స్థాయి ట్రాన్స్‌ప్లాంట్ సేవలు అందించడం గర్వకారణం' అని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ జి.గోకుల్ నచికేత్ (సీనియర్ కన్సల్టెంట్ యురాలజిస్ట్, ట్రాన్స్‌ప్లంట్ సర్జన్), డాక్టర్ శ్రీరంగనాథ్ (సీనియర్ కన్సల్టెంట్ అనస్థియాలాజిస్ట్), డాక్టర్ గౌతమ్ (క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్), జి.రంజిత్ రెడ్డి (క్లస్టర్ హెడ్), లావణ్య (సెంటర్ హెడ్) పాల్గొన్నారు.




## కేఎన్ఆర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండల కేంద్రంలో గురువారం కెఎన్ఆర్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను అధికారులు ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌ను స్థానిక ఎస్ఐ ఏ.సైదులు, దర్గా ఈవో షేక్.మొహమ్మద్ హుస్సేన్, టిడిపి స్థానిక మైనార్టీ నాయకులు షేక్.జిలాని భాష, జనసేన మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్ బాషా, ఇతర అధికారులు నాయకులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ,ఈవో మాట్లాడుతూ క్రికెట్ ఆటలు మానసిక ఉల్లాసం అహ్లాదకరం కోసం ఆడుకోవాలని గెలుపు ఓటములు సహజంగా జరుగుతూ ఉంటాయని గెలిచిన ఓడిన ఆనందంగా ఆహ్వానించాలన్నారు. ఈ టోర్నమెంట్ నిర్వాహకులు మునీం భాష, సయ్యద్ ఆఫ్రిద్, షోయబ్, పి.షాబుద్దీన్ మాట్లాడుతూ.. కెఎన్ఆర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు 30 టీంలు నమోదు చేసుకున్నయని తెలిపారు. మొదటి బహుమతి 40,116, నగదును స్థానిక వైసిపి నాయకుడు హుమాయున్, మైనారిటీ నాయకుడు సబ్జాన్, రెండవ బహుమతి 20,116, నగదును భాయ్ చికెన్ నిర్వాహకుడు సయ్యద్ జమీర్, హైదర్ కేఫ్ అధినేత షేక్. రహమత్ నవాజ్, మూడవ బహుమతి 10,116, నగదును జనసేన పార్టీ తరపున మండల కన్వీనర్ సయ్యద్ అక్బర్ భాష, తరపున ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానికులు యువకులు హాజరయ్యారు.

## రంగనాథుని రాపత్తు ఉత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో గురువారం రాపత్తు ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ధనుర్మాసం పూజలు, తిరుప్పావై సేవాకాలం, శాత్తు మురై, విశేష పూజలు జరిగాయి. రాపత్తు ఉత్సవంలో శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి ఉత్తర ద్వారం గుండా విచ్చేశారు. రాత్రి ప్రాకార ఉత్సవం జరిగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కోడూరు బాలికల గురుకుల కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలికల కోలాట నృత్య ప్రదర్శనలు, సంక్రాంతి ముగ్గులు భోగి మంటలు భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా బాలికల వేష భాషలు ఆహుతులను ఆకర్షించాయి. ఈ వేడుకల్లో కళాశాల పాఠశాల బాల బాలికలు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఐదు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ 2

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, గిరిజన గురుకుల పాఠశాలలను గురువారం ఎంఈఓ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సోమశిల మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రార్థనకు హాజరయ్యారు. విద్యార్థుల వరకు బుక్కులను పరిశీలించారు. హిల్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.